క్లుప్తంగా

అంధత్వ నివారణే ధ్యేయం

నర్సాపూర్ రూరల్: అంధత్వ నివారణ కోసమే ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దచింతకుంటలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు వెంకట నర్సింగరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, సర్పంచ్ శివకుమార్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్, మండల అధ్యక్షుడు బోగ శేఖర్, నర్సాపూర్ పట్టణాధ్యక్షుడు అంబల్ల భిక్షపతి, కుమ్మరి నరేశ్, ఆంజనేయులు గౌడ్, భిక్షపతిగౌడ్, రెడ్డిపల్లి పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం



అనుష్కను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన కాలేరు అనుష్కను బుధవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సన్మానించారు. రామాయంపేటకు ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా ఆమెతో పాటు మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ చంద్రం, కౌన్సిలర్ నాగరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ మన్నాన్, మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అనుష్కను సన్మానించారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

టేక్మాల్(మెదక్): మండలంలోని కుసంగి గ్రామంలో సర్పంచ్ ఆబేదాబేగం ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో పలు సమస్యల గురించి ప్రస్తావిస్తూ, అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. గ్రామసభలో తాగునీటి, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యల చర్చించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు యూసూఫ్, కార్యదర్శి రమేశ్, ఏఈఓ ఇంద్రయ్య, నాయకులు సంగమేశ్వర్‌గౌడ్, లక్ష్మయ్య, అంజయ్య, మల్లేశం, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీజేపీ కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో బుధవారం బీజేపీ కార్యకర్తలు నిరుద్యోగ మార్చ్‌కు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 11న సంగారెడ్డిలో జరిగే సభలో పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ఐటీ సెల్ కన్వీనర్ సందీప్, మండల ఉపాధ్యక్షుడు మైలారం లక్ష్మణ్, నాయకులు గురుపాదం, నరేశ్, దౌల్తాబాద్ స్వామి, పోచమ్మల స్వామి, రమేశ్, గంగాధర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశాలు అమలు చేయాలి



రైతులతో మాట్లాడుతున్న నాగరాజు

నర్సాపూర్: ధాన్యం కొనుగోలులో సీఎం ఆదేశాలు అమలు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. ఆయన బుధవారం పలు కొనుగోలు కేంద్రాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి

తూప్రాన్: అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని జెడ్పీసీఈఓ, డీఆర్‌డీఓలు వెంకటశైలేశ్, శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం తూప్రాన్, మనోహరాబాద్ ఉమ్మడి మండలాల్లో కొనసాగుతున్న పనుల పురోగతిపై శాఖల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా మన ఊరు – మనబడి, పల్లె ప్రగతి, ఉపాధి హామీ, వైకుంఠధామాలపై చర్చించారు. ఈ పనులపై జిల్లా కలెక్టర్‌కు నివేధిక అందించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు పనులు పూర్తి చేయాలని సూచించారు. కాగా ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు రావడంలేదని సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు స్పందిస్తూ త్వరలోనే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ అరుంధతి, పంచాయతీరాజ్ డీఈ నర్సింలు, డీఎల్‌పీఓ శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదిలో సత్తాచాటిన విద్యార్థులు

గురుకులంలో 89 శాతం ఉత్తీర్ణత

నర్సాపూర్: పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో 89 శాతం మంది విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణులైనారని ప్రిన్సిపాల్ భిక్షమయ్య తెలిపారు. 71 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాశారని, వారిలో 63 మంది ఉత్తీర్ణులైనారని గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చార్లెస్ వివరించారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో 71.6 శాతం విద్యార్థులుఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు.

మెదక్ మున్సిపాలిటీ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాలలో 21మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు సిద్ధార్థ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వైస్ చైర్మన్ సిద్ధార్థ్ చౌదరి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

కొల్చారంలో 95 శాతం ఉత్తీర్ణత

కొల్చారం(నర్సాపూర్): మండలంలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం పది పాఠశాలల నుంచి 486 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 462 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన నందిని, సంగీత ఇద్దరు 9.8 జీపీఏ సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల్లో ఉన్నత పాఠశాల వరిగుంతం, కేజీబీవీ, టీఎస్ఎస్ డబ్ల్యూఆర్ఎస్ నిలిచాయి.

నిజాంపేట(మెదక్): మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలలు, 2 ప్రైవేట్ పాఠశాలలో 96శాతం విద్యార్థులు పాసయ్యారు.

చిలప్‌చేడ్‌లో ఉత్తీర్ణత 92 శాతం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ బుచ్చానాయక్ అన్నారు. మండలంలో ఏ ఒక్క విద్యార్థి 10 జీపీఏ సాధించలేదన్నారు.

శివ్వంపేటలో 77 శాతం ఉత్తీర్ణత

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో 77% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పెద్దగొట్టిముక్ల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు.

మెదక్, రూరల్: మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్‌లోని గీతా ఉన్నత పాఠశాలల్లో 248 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణతతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.

రామాయంపేట ఆరు స్కూళ్లలో 100శాతం ..



10 జీపీఏ సాధించిన విద్యార్థులతో సిద్ధార్థ్ విద్యా సంస్థల చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

రామాయంపేట(మెదక్): పట్టణంలో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అక్షర స్కూల్, జిల్లా పరిషత్ అక్కన్నపేట, జెడ్పీ స్కూలు ఝాన్సిలింగాపూర్, కాట్రియాల, కోనాపూర్, లక్ష్మాపూర్, స్కూళ్లలో చదివిన విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించారు. మాడల్ స్కూల్, మంజీరా విద్యాలయం, వివేకానంద విద్యాలయం విద్యార్థులు పది జీపీఏ సాధించారు. రామాయంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 75 శాతం ఫలితాలు నమోదైనాయి.

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేట గ్రామానికి చెందిన బుర్ర సాయిరాం 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. చందాయిపేట, కరీంనగర్, బోనాల, రెడ్డిపల్లి, కేజీబీవీ, తెలంగాణ ట్రైబల్ గురుకుల పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ పాఠశాలో 99 శాతం, వడియారం 97, మక్కరాజీపేట, చేగుంటలో 95, ఇబ్రహీంపూర్‌లో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



సాయిరాం, (10జీపీఏ)

మెదక్ రూరల్: ఉమ్మడి మెదక్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. హవేళిఘనాపూర్ మండల ఉత్తీర్ణత శాతం 91.29 శాతం సాధించగా, బూరుగుపల్లి పాఠశాలలో 94 మంది విద్యార్థులకు 94 మంది విద్యార్థులు పాస్ కావడంతో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా మండల విద్యాధికారి నీలకంఠం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

తూప్రాన్‌లో 93.1 శాతం ఉత్తీర్ణత

తూప్రాన్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 89.2 శాతం, ప్రైవేట్ పాఠశాల్లో 99.7 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్.రోహిత్ 10 జీపీఏ, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన రేఖ 10 జీపీఏ సాధించారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్: పదో వతరగతి పరీక్షా ఫలితాల్లో తూప్రా న్ గీతా స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 9 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, 17 మంది విద్యార్థులు 9.8 సాధించారు. వీరిలో డీ.అద్రికరెడ్డి, పి.భానువైష్ణవి, ఎన్.కీర్తన, ఎం.నిఖిత, డీ.స్ఫూర్తి, ఎం.శ్రీష, సీహెచ్.తేజస్విని, వి.సాయిలు 10జీపీఏ సాధించి గీతా స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణగుప్తా, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకష్టారావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

పదో ఫలితాల్లో మెరిసిన దివ్య

పాపన్నపేట(మెదక్): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దివ్య పది ఫలితాల్లో 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మ దగ్గర ఉంటూ తాతకు వచ్చే వృద్ధాప్య ఫించన్‌తో చదువుతూ.. మండల టాపర్‌గా నిలిచిన దివ్యను హెచ్‌ఎం కిషన్, టీచర్లు ప్రత్యేకంగా అభినందించారు.



దివ్య, (9.8 జీపీఏ)

రేగోడ్‌లో 99శాతం ఉత్తీర్ణత



నక్షత్ర, (10 జీపీఏ)

రేగోద్(మెదక్): మండలంలో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు. మోడల్ స్కూల్‌కు చెందిన నక్షత్ర 10 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచారు. శివచరణ్, మల్లేశ్వరి 9.8, తూర్పు అజయ్ కుమార్, అన్నపూర్ణ, అరుణ 9.7 జీపీఏ సాధించారు. రేగోడ్, గజ్వాడ ఉన్నత పాఠశాలల్లో, టి.లింగంపల్లి, జగిర్యాల పాఠశాలలు 100 శాతం, మోడల్ స్కూల్, కేజీబీవీలో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మూడు గురుకులల్లో 100 శాతం ఉత్తీర్ణత

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మూడు గురుకుల పాఠశాలలో పది తరగతి ఫలితాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎంజేపీ కౌడిపల్లిలో 67 మంది, తునికి ఎంజేపీ 73మంది, కౌడిపల్లి ఎస్టీగురుకులంలో 75 మంది విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. కౌడిపల్లి ఎంజేపీ విద్యార్థి సంకీర్త్ 10 జీపీఏ సాధించాడు. దీంతో పాటు కౌడిపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 82శాతం, కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో 94శాతం, భుజిరంపేటలో 97.70శాతం, కంచన్‌పల్లిలో 82శాతం, కన్నారంలో 98శాతం, ముట్రాజ్ పల్లిలో 86శాతం, రాయిలాపూర్‌లో 92శాతం, సలాబత్‌పూర్‌లో 71శాతం, తునికిలో 86శాతం, వెల్మకన్నలో 96శాతం ఉత్తీర్ణత సాధించారు.

నర్సాపూర్ మండలంలో 79 శాతం..

నర్సాపూర్ రూరల్: మండలంలో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి బుచ్చానాయక్ తెలిపారు. మండలంలోని 19 ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 928 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 738 విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. మహ్మదాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాల, రుస్తుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 61 శాతం ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలిచాయి.

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో కస్తూర్బా, 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రైవేట్ పాఠశాలలుండగా, ప్రైవేట్ పాఠశాల జేఎంజే మాత్రమే 100 శాతం సాధించగా, మిగతా పాఠశాలలో సగం శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాలో 32 మందికి 31 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాళ్ళకల్‌లో 87 మందికి 54 మంది, కూచారంలో 16 మందికి ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. దీంతో మండలం మొత్తం 73శాతంగా ఫలితం వచ్చింది. మండలంలో 326 మంది పరీక్షలు రాయగా .240 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం(మెదక్): మండలంలో 97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ముస్లాపూర్ పాఠశాలలో 47 మంది విద్యార్థులు పాసవ్వగా, శ్రీనివాస్ 10 జీపీఏ సాధించారు. అల్లాదుర్గం బాలుర జెడ్పీ పాఠశాలలో 94.74 శాతం, చిల్వెర జెడ్పీ పాఠశాలలో 89 శాతం, కేజీబీవీ 95 శాతం పాసయ్యారు.



శ్రీనివాస్ , (10జీపీఏ)

చిన్నశంకరంపేటలో 98 శాతం..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారు.

దళితబంధు పంపిణీలో అక్రమాలు

విచారణ చేయించాలని కలెక్టర్‌కు వినతి

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ఇటీవల ఎస్సీలకు అందజేసిన దళితబంధు పథకం పంపిణీలో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దళితబంధు పొందిన లబ్ధిదారుల వద్ద నుంచి ఎమ్మెల్యేల వర్గీయులు రూ.1 నుంచి 2లక్షల వరకు కమీషన్ తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో పూర్తి విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాదగిరి, బాల్‌రాజ్, ప్రవీణ్, ప్రభాకర్, యాదగిరి, పరమేశ్, నర్సింలు, దేవయ్య, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిలో హనుమాన్ దీక్ష స్వాములు ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో 56 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం అర్చకుడు దత్తాత్రేయశర్మ ఆధ్వర్యంలో హనుమాన్ మాల ధరించిన స్వాములు ఆంజనేయస్వామికి చందన అలంకరణ చేశారు. అనంతరం ఆంజనేయస్వామికి పత్రపూజ చేశారు. హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. వివిధ రకాల పండ్లు, స్వీట్లు, ఆహార పదార్థాలు 56 రకాల నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గురుస్వాములు కుందలిశేఖర్, కృష్ణ, కిరణ్‌గుప్తా, రవిప్రసాద్, రాంచెంద్రారెడ్డి, శివరాములు, మాజీ సర్పంచ్ సాయాగౌడ్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన బండ ప్రవీణ్‌గౌడ్ అన్నదానం చేశారు.



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): అందరి సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. బుధవారం మండలంలోని జీడిపల్లి గ్రామంలో జెడ్పీ నిధులు రూ. 10 లక్షలతో ముదిరాజ్ భవన నిర్మాణానికి జెడ్పీ చైర్‌పర్సన్ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ నర్సింలు, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీటీసీ స్వర్ణలత, నాయకులు మల్లేశ్, శ్రీనివాస్, నాగేష్, వెంకటరమణ, గణేశ్, రాజు, రమేశ్‌గౌడ్, సత్తయ్య, ముదిరాజ్ మండలాధ్యక్షుడు నరేశ్, గ్రామ ముదిరాజ్ అధ్యక్షుడు శ్రీనివాస్, స్వామి, ఆత్మకమిటీ డైరెక్టర్‌లు భిక్షపతి, రామకృష్ణ, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

నర్సాపూర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నర్సాపూర్‌లో జరిగిన పార్టీ మినీ మహానాడు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పార్టీ మినీ మహానాడు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

యువత క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎదగాలి

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం కేసీఆర్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువతకు క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించినట్లు ఎంపీపీ పురం నవనీత తెలిపారు. బుధవారం మనోహరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 15, 16, 17 తేదీల్లో సీఎం కప్ పేరున క్రీడలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ క్రీడలను ఎంపీపీ చైర్మన్‌గా, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీఓల ఆధ్వర్యంలో పీఈటీలు ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలను మనోహరాబాద్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఏఎస్ఐ చంద్రమోహన్ పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల స్థాయిలో ఈ నెల 15 నుంచి నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో క్రీడాకారులు జిల్లా స్థాయికి వెళ్లాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మండల ప్రత్యేకాధికారి మహ్మద్ ఖాసీం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ఖాసీం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు సీఎంకప్ (వాలీబాల్, కబడ్డీ, ఖోఖో) లో భాగంగా క్రీడల పోటీలు నిర్వహిస్తారన్నారు. క్రీడాకారులు ఈ నెల 14 వరకు తమ ఆధార్‌కార్డుతో ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. క్రీడల నిర్వహణ, తదితర వసతులు డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్, ఏపీఓ శ్యాంకుమార్, ఎంపీఓ కృష్ణమోహన్, ఎస్ఐ మహ్మద్‌గౌస్ నిర్వహిస్తారన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ, అధికారులు

కొల్చారం(నర్సాపూర్): ఈనెల 15 నుంచి 17 వరకు మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి సీఎం ట్రోఫీ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి అన్నారు. క్రీడాపోటీల నిర్వహణపై మండల స్థాయి అధికారులతో కొల్చారంలో ఎంపీపీ మంజుల అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఆసక్తిగల వారు ఈనెల 12న ఉదయం 11 గంటలకు గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎంఈఓ నీలకంఠం, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, అధికారులు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): ఈనెల 15 నుంచి 17 వరకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీపీ భాగ్యలక్ష్మితెలిపారు. చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన క్రీడల పోటీలపై సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్, ఎస్ఐ పోచయ్య, ఎంపీఓ గిరిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): నేడు బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో చేపట్టిన నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు నరేందర్‌చారి అన్నారు. బుధవారం మండలంలోని కాళ్లకల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ మార్చ్ గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్‌గౌడ్, గ్రామాధ్యక్షుడు కృష్ణ, నాయకులు తదితరులున్నారు.

◆ క్రికెట్ కిట్ అందజేత



నిజాంపేట(మెదక్): మండలంలోని కె. వెంకటపూర్ గ్రామంలో బుధవారం జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం గ్రామంలోని యువకులకు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌తో పాటు నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, ఇతర నాయకులు సిద్ధరాములు, వెల్దుర్తి వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా అన్నారు. బుధవారం మండలంలోని బుజ్రాన్‌పల్లి గ్రామంలో ఎస్‌బీఎం(స్వచ్ఛభారత్ మిషన్) ఫేస్–2లో భాగంగా ప్రజలకు పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వాహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బూదెమ్మ, ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ సుధాకర్, నాయకులు విఠల్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

◆ పోతంశెట్టిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు



కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచన మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అక్కడి ప్రజలకు న్యాయ స్థానంలో ఉన్న విభాగాలు, వాటి ద్వారా అందే న్యాయ సహకారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైనప్పుడు ఉచిత న్యాయసాయం అందించేందుకు న్యాయస్థానాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయన్నారు. అన్యాయం జరిగినప్పుడు బాధితుడు న్యాయం కోసం నిర్భయంగా కోర్టును ఆశ్రయించవచ్చని సూచించారు. ఈ సదస్సులో న్యాయవాదులు ఎస్. కరుణాకర్, నందు, సిద్ధా గౌడ్, శారద, పీఎల్వీస్, ప్రజలు పాల్గొన్నారు.

◆ దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా, పురపాలక సంఘం ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకీరాంసాగర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆశ్రమాన్ని నిర్వహించేందుకు ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు, స్లమ్, పట్టణ సమాఖ్యలు, నెహ్రూ యువ కేంద్రాలు, సంక్షేమ సంబంధ సంస్థలు ఈ నెల 15 లోగా మెదక్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

◆ ధాన్యాన్ని త్వరగా తరలించాలి

శివ్వంపేట(నర్సాపూర్): కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని త్వరగా రైస్‌మిల్స్‌కి తరలించాలని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొంతన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్‌మిల్స్‌కు తరలింపులో నిర్లక్ష్యం వద్దని సిబ్బందికి సూచించారు. రైతులు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రం నిర్వాహకులపై ఉందన్నారు. పలు కేంద్రాలకు సంబంధించి ధాన్యం తరలింపుకు రైస్‌మిల్స్ కేటాయించలేదని ఈ విషయంపై అడిషనల్ కలెక్టర్‌తో చర్చించనున్నట్లు చెప్పారు.

◆ ఘనంగా పెద్దమ్మ కల్యాణం

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లిలో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దమ్మ కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు బాలచంద్రం, హరిశంకర్, పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

◆ పరామర్శ

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ మండలంలోని బోగుడ భూపతిపూర్‌తండా, నాగాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాణిక్యరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయపేట గ్రామంలో వెంకటాద్రి గుట్టపై వెలసిన వేంకటేశ్వరస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం స్వామివారికి మంజీరా జలాలతో అభిషేకం, అలంకరణతో పాటు హోమం చేశారు. అనంతరం రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ వేడుకలను కనుల పండుగగా, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవార్లకు, స్వామివారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గిరి ప్రదక్షిణ చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



కల్యాణోత్సవంలో భక్తులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలో 1997– 98వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ మేరకు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కారణంగా అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం వారి చిన్ననాటి సంతోషాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు చారి, జనార్దన్ రెడ్డి, బాలయ్య, రాజిరెడ్డి, విశ్వనాథ్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.